

పుట్లూరులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు. చిత్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య



పుట్లూరులో పెద్దఎత్తున తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

● శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

పుట్లూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు కోరారు. సోమవారం ఆయన మండలంలోని గరుగుచింతలపల్లి, కోమటికుంట్ల, పుట్లూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ భూమిరెడ్డి సునీత, ఎంపీపీ బి.రాఘవరెడ్డితో కలసి ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారికి ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వారు ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. పుట్లూరు బస్‌షెల్టర్ సర్కిల్‌లో నిర్వహించిన సభలో వీరాంజనేయులు మాట్లాడుతూ జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవడానికి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాయన్నారు. పుట్లూరు మండల కేంద్రంలోనే రూ.25 కోట్లు డీబీటీ రూపంలో నవరత్నాల పథకాలతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాల ద్వారా నేరుగా అర్హులందరికీ ఖాతాల్లో జమ చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా గండికోట నుంచి పుట్లూరు చెరువుకు పైప్‌లైన్ పనులు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, భూమిరెడ్డి నాగార్జునరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, నాయకులు మూలి వెంకటరామిరెడ్డి, రామమోహన్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, రామాంజులరెడ్డి, బాబు, నరేంద్రరెడ్డి, కంచెం శ్రీనివాసులరెడ్డి, రామాంజులరెడ్డి, మహేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కంచెం శ్రీనివాసులరెడ్డి, రమణాయాదవ్, కేశవ, నరసింహారెడ్డి, నరేష్, మారుతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా మద్దతుతో విజయం సాధిస్తాం



ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



వైఎస్సార్‌సీపీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

● ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: ఎన్నికల్లో ప్రజా మద్దతుతో విజయం సాధిస్తామని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా పలువురు నాయకులు, మేధావులను కలసి మాట్లాడారు. పట్టణంలోని సంజీవనగర్‌లో సోమవారం ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ముందుగా ఆయన సంజీవనగర్‌లోని గాయత్రిదేవి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులతో పాటు మేధావుల ఇళ్లకు వెళ్లారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కలిసిన వారిలో సీవీ రామన్ విద్యాసంస్థల చైర్మన్ బీవీ భాస్కర్‌రెడ్డి, రిటైర్డు లెక్చరర్ ఓబులేసురెడ్డి, బీజేపీకి చెందిన కాంచాని పుల్లారెడ్డి, జయరామిరెడ్డి, టీడీపీ మాజీ కౌన్సిలర్ జగన్మోహన్‌రెడ్డి, బ్రహ్మణపల్లి సుదర్శన్‌రెడ్డి, అంద్రా రామాంజనేయులు తదితరులున్నారు. వారితో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చి 600 హామీల్లో ఒక్కటైన నేరవేర్చారా? అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 98 శాతం హామీలను నేరవేర్చడమే కాకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తూ వేలాది మంది యువతకు ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నాడు-నేడు కింద వేలాది కోట్ల రూపాయలతో పాఠశాలలను మరమ్మతులు చేయించడమే కాక ఇంగ్లిష్ విద్యను ప్రవేశ పెట్టారన్నారు. సాంకేతిక విద్యను అమలు చేయడం వల్ల విద్యార్థులు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, నవరత్నాల అమలు తీరు పట్ల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్‌రెడ్డి హయాంలో అరాచకాలు, దౌర్జన్యాలు రాజ్యమేలాయన్నారు. యెవరివల్ల ప్రశాంతంగా జీవిస్తున్నామో తెలిసిన వారందరూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌లో చేరిక

తాడిపత్రి పట్టణంలోని ఆంజనేయస్వామి మాన్యంలో సోమవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో టీడీపీని వీడి పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆంజనేయస్వామి మాన్యంలోని పెద్దకంబయ్య, చిన్నకంబయ్య, రామాంజి, హుస్సేన్, రామక్రిష్ణ, ఆంజనేయులుకు ఎమ్మెల్యే పెద్దారెడి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టీడీపీకి ఓటు వేస్తే అంధకారమే..



తిమ్మంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

యల్లనూరు: చంద్రబాబు మాటలు విని టీడీపీకి ఓటు వేస్తే భవిష్యత్ అందకారమేనని ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. మండలంలోని యల్లనూరు, తిమ్మంపల్లిలో ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అంతకు ముందు వీరాకు యల్లనూరులో బాణసంచా పేల్చి డప్పులతో స్వాగతం పలికారు. పార్టీశ్రేణులు, ప్రజల మధ్య ప్రచారం జోష్‌గా సాగింది. ఆయన మాట్లాడుతూ జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. 2024లో జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. గ్రామాల్లోనే ఆర్‌బీకేలు, సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంనాయుడు, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, నాయకులు భోగతి నాగేశ్వరరెడ్డి, ఎన్నికల పరిశీలకుడు శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు తిమోతి, ఆదినారాయణరెడ్డి, నాయకులు పసుపులేటి పద్మావతమ్మ, సందీప్‌రాయల్, దంతలపల్లి పెద్దిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మేడికుర్తి, వేములపల్లి సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, యోగానందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సర్వేశ్వరరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు.. అభివృద్ధికి చోటు



తాడిపత్రి మండలంలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి



పెద్దవడుగూరులో ఓటు అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. మండలంలోని తిమ్మేపల్లి, వెంకటాంపల్లిలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి సోమవారం ప్రచారం చేశారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇంటి వద్దకే సంక్షేమ ఫథకాలు రావాలంటే మరోసారి జగనన్న సీఎం కావాలన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో 600 హామీలిచ్చి, ఒక్కటీ నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి, ఆలూరు రామేశ్వరెడ్డి, మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, శివారెడ్డి, ఆకుల నాగిరెడ్డి, పాపిరెడ్డి, నాగార్జునరెడ్డి, అప్పిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి, శ్రీను, పరమేశ్వరెడ్డి, కొండారెడ్డి, ఆదిశేషు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని వంకవీధి, మసీదు వీధి, పేట కాలనీలల్లో ఆయన ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎం జగన్‌తోనే సంక్షేమం



ప్రచారంలో పాల్గొన్న పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని పేరం గోకుల్‌నాథ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆంజనేయస్వామి మాన్యంలో సోమవారం ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాల అమలు సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి మరోసారి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దు



ఓటు ఎలా వేయాలో చూపిస్తున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 13, 14వ వార్డుల్లో సోమవారం ఆయన ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందన్నారు. టీడీపీ నాయకుల మాయ మాటలకు మోసపోకుండా అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. తాడిపత్రి ఎమ్మెల్యగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి మోసపోయారని, సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి చేసిన తప్పును సరిదిద్దుకోవాలని ప్రజలను కోరారు.

నేడు వీరాంజనేయులు ప్రచారం

శింగనమల: మండలంలోని పెద్దమట్లగొంది, గోవిందరాయునిపేట, శింగనమలలో మంగళవారం ఉదయం 7.30 గంటలకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ సోమవారం తెలిపారు. శింగనమలలో 11 గంటలకు ఎన్నికల ప్రచార ర్యాలీ ఉంటుందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలిరావాలని ఆయన కోరారు.

జేసీ సోదరులను తరిమికొట్టండి



తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డికి బొకే అందిస్తున్న నాయకులు పద్మావతమ్మ, సందీప్‌రాయల్. చిత్రంలో ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: అరాచక శక్తులైన జేసీ సోదరులను తాడిపత్రి నుంచి తరిమి కొట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పసుపులేటి పద్మావతమ్మ, సందీప్‌రాయల్ అన్నారు. సోమవారం యల్లనూరు మండలం తిమ్మంపల్లిలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ తాడిపత్రికి పట్టిన గ్రహణం జేసీ సోదరులన్నారు. తాడిపత్రి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, తాడిపత్రి నియోజకవర్గంలో సంక్షేమం జరగాలన్నా పెద్దారెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగాలన్నారు. కేతిరెడ్డి హయాంలో తాడిపత్రి ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అస్మిత్‌రెడ్డికి ఓటు వేస్తే భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం



మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం: మండలంలోని చెన్నంపల్లి ఎస్సీ కాలనీకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వెట్టి నాగముణి (56) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ఆ గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు గువ్వల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ గువ్వల రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్



తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు

తాడిపత్రి: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నాలుగో రోజు సోమవారం సజావుగా సాగింది. ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారు. ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు ఫెసిలిటేషన్ పోలింగ్ కేంద్రాలతో పాటు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మరో పోలింగ్ కేంద్రంలో ఉద్యోగులు ఓటును సద్వినియోగం చేసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో సోమవారం 154 మంది పురుషులు, 37 మంది మహిళా ఉద్యోగులు, ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోలింగ్ బూత్ నంబర్ ఆర్ 1లో 43 మంది పురుషులు, 71 మహిళా ఉద్యోగులు ఓటు వేశారు. ఆర్ 2 కేంద్రంలో 74 మంది పురుషులు, 94 మంది మహిళలు, ఆర్ 3 పోలింగ్ కేంద్రంలో 59 మంది పురుషులు, 57 మంది మహిళా ఉద్యోగులు మొత్తం 589 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లను సద్వినియోగం చేసుకున్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా చర్యలు తీసుకున్నారు.

సజావుగా మండల సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి

యాడికి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం సజావుగా సాగింది. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు. సమావేశంలో తాగునీరు, ఉపాధి హామీ పథకాల ప్రాముఖ్యతను చదివి వినిపించారు. ఎంపీడీఓ సావిత్రి మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నప్ప, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కుమార్, ఏపీఓ రమేష్, పశు వైద్యాధికారి సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, గుంతా రామాంజనమ్మ, లక్ష్మీదేవి, సర్పంచులు అనురాధ, సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీకేఎస్‌లో విస్తృత ప్రచారం



గోవిందపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్

బుక్కరాయసముద్రం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులను గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, జెడ్పీటీసీ భాస్కర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల దళిత కులానికి చెందిన వీరాంజినేయులకు సీఎం వైఎస్ జగనన్న ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, కొండమ్మ, ముసలన్న, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగన్ అంటే నమ్మకం.. బాబు అంటే మోసం



నార్పలలో ప్రచారం చేస్తున్న సత్యనారాయణరెడ్డి

నార్పల: జగన్ అంటే నమ్మకమని, చంద్రబాబు అంటేనే మోసం, కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ అని వైఎస్సార్‌సీపీ నాయకుడు, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి అన్నారు. శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణకు మద్దతుగా సోమవారం ఆయన మండల కేంద్రంలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. పొరపాటున చంద్రబాబుకు ఓటువేస్తే మళ్లీ చీకటి రోజులేనన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, సర్పంచు మన్నీల సుప్రియ, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ బాలనాగి ఎర్నాగప్ప, వ్యవసాయ డైరెక్టర్ అమీర్, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, దాడితోట బాషా, గొల్ల సుధాకర్, గిరక పెద్దన్న, చికెన్ గోపాల్, శివయ్య, నాగరాజు, నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు. అలాగే నార్పలలో శింగనమల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభర్థి వీరాంజనేయుల సోదరుడు పెద్దన్న, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మొరుసు రమణారెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సతీష్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఓటేస్తేనే సంక్షేమ పాలన



నారాయణ స్వామి కాలనీలో ప్రచారం చేస్తున్న బాలారమేష్ బాబు



వాల్మీకి వీధిలో ప్రచారం చేస్తున్న శివప్రసాద్

యాడికి: ఫ్యాన్‌కు ఓటేస్తేనే సంక్షేమ పాలన సాధ్యమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బాలా రమేష్ బాబు, మండల సీజేఎస్ కన్వీనర్ శివప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నారాయణ స్వామి కాలనీలో బాలా రమేష్ బాబు, వాల్మీకి వీధిలో శివ ప్రసాద్, కూర్మాజాపేట, రామరాజుపల్లెలో తలారి నాగేష్ ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తాడిపత్రి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎంపీగా శంకర్ నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్ల శంకర్, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రామాంజుల రెడ్డి, పెద్దపేట లక్ష్మీదేవి, ఫరూక్, రవికాంత్, శివయ్య, జగదీస్ చౌదరి, చిదంబరి నాయుడు, మల్లికార్జున, రంగనాయకులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

పుట్లూరు: మండలంలోని కడవకల్లు, అరకటివేముల, మడుగుపల్లి గ్రామాలకు చెందిన 17 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. ప్రజలకు సేవ చేస్తున్న తమపై టీడీపీ, జనసేన నాయకులు నిందలు వేయడాన్ని వారు తప్పుపట్టారు. అనంతరం రాజీనామా పత్రాలను ఎంపీడీఓ దస్తగిరి అందజేశారు.

సకుటుంబ సమేతంగా..



డైలీ మార్కెట్‌లో ప్రచారంలో చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి కేతిరెడ్డి రమాదేవి



ఇస్త్రీ చేస్తూ ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే పెద్ద కోడలు సాయి అర్చితారెడ్డి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిన్న కోడలు మౌనామృతారెడ్డి

తాడిపత్రిరూరల్: ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డి గెలిపించుకునేందుకు ఆయన కుటుంబ సభ్యులు సోమవారం పట్టణంలోని ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని డైలీ మార్కెట్‌లో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, విజయనగర్ కాలనీలో ఎమ్మెల్యే పెద్ద కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి, రజకపేటలో పెద్దకోడలు సాయి అర్చితారెడ్డి, 20వ వార్డులో చిన్నకోడలు మౌనామృతారెడ్డి ప్రచారంలో పాల్గొని ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివిధ వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే అరాచకాలు, దౌర్జన్యాలు, రౌడీజం, అసాంఘిక శక్తులు పెరిగిపోతాయని, ప్రజలు జాగ్రత్తపడి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలన్నారు. తాడిపత్రిలో అభివృద్ధి, ప్రశాంతత ఎమ్మెల్యే పెద్దారెడ్డితోనే సాధ్యమన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడిపత్రి డివిజన్
9912220722, 9010223701
9912220732, 9010588846